

**వై.ఎస్.ఆర్ జిల్లా..**

✅ **శభాష్..శ్రీనివాసులు, ఓబులయ్య, శివ నాగిరెడ్డి, సుబ్బయ్య, రమణయ్య, వెంకట్**

✅ **అత్యుత్తమ పనితీరు కనబరచిన సిబ్బందికి "వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు" అందచేసిన జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు**

కడప మార్చి 2: పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ముగ్గురు సివిల్, ఇద్దరు ఎస్.ఈ.బి, ఒక ఏ.ఆర్ సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.

బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని శ్రమించి ఎంతో చాకచక్యంగా అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సి.శ్రీనివాసులు (పి.సి 1186), ఈ.ఓబులయ్య (పి.సి 2769) లను జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.

ఎన్నికల నేపథ్యంలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగుమంచిపల్లి చెక్ పోస్ట్ వద్ద  వాహన తనిఖీల్లో నలుగురు వ్యక్తులు ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 35 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ బి.వి శివనాగిరెడ్డి( పి.సి 2294 ) ని జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.

పోలీస్ సిబ్బందికి నిర్వహిస్తున్న యాంటి-రయట్ డ్రిల్ ను సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఏ.ఆర్ కానిస్టేబుల్ జి.వి సుబ్బయ్య(ఏ.ఆర్ పి.సి 3207) ను జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఇటీవల గోవా రాష్ట్రానికి చెందిన మద్యాన్ని కారులో, స్కూటీలో అక్రమంగా తరలిస్తున్న 120 ఫుల్ బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ కె.రమణయ్య, టి.వెంకట రెడ్డి కీలక పాత్ర పోషించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో లో విధులు నిర్వర్తిస్తూ అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నిందితులతో పాటు భారీగా మద్యం స్వాధీనం చేసుకోవడం పట్ల జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు.

'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్.పి గారు ఆకాంక్షించారు.